# నేటి నిజం

website2:www.netinijam.com


హైదరాబాద్ గురువారం 30-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:95 పేజీలు:6 వెల: రూ.1/-


## ఫుడ్ పాయిజన్.. 40మందికి అస్వస్థత

హైదరాబాద్, నవంబర్ 29:టూరిజం ట్రైన్ లో ఫుడ్ పాయిజన్ కావడంతో 40మంది ప్రయాణీకులు అస్వస్థతకు గురైన ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. ఆహారం తిన్న 40మంది రైలు ప్రయాణికులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు వెంటనే స్పందించారు. స్టేషన్‌కు చేరుకున్న రైలు వద్దకు డాక్టర్లు, వైద్య సిబ్బందిని రప్పించారు. అస్వస్థతకు గురైన ప్రయాణికులకు చికిత్స అందించారు. చెన్నై నుంచి పుణె వెళ్తున్న భారత్ గౌరవ్ రైలులో సుమారు వెయ్యి మంది ప్రయాణించారు. అయితే మంగళవారం పూణె చేరే ముందు ఆ రైలులో ఆహారం తిన్న సుమారు 40 మంది ప్రయాణికులు అస్వస్థతకు గురయ్యారు.

ఫుడ్ పాయిజన్ వల్ల వాంతులు, కడుపులో నొప్పి, విరోచనాలు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడ్డారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పూణె రైల్వే అధికారులు వెంటనే స్పందించారు. రైల్వే, స్థానిక డాక్టర్లు, వైద్య సిబ్బందిని వెంటనే రైల్వే స్టేషన్‌కు రప్పించారు. పూణెకు చేరుకున్న ఆ రైలులో అస్వస్థతకు గురైన ప్రయాణికులకు వెంటనే వైద్య చికిత్స అందించారు. మరోవైపు భారత్ గౌరవ్ యాత్ర రైలును ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. కలుషిత ఆహారం సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపింది.

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముమ్మరంగా ఏర్పాట్లు పూర్తి... సిబ్బందికి సామాగ్రి పంపిణీ



హైదరాబాద్, నవంబర్ 29:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగాయి. నేడు పోలింగ్ జరుగనుండటంతో అధికారులు ఏర్పాట్లలో బిజీబిజీగా ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది ఇప్పటికే డీఆర్సీ కేంద్రాలకు చేరుకున్నారు. వారికి అధికారులు ఈవీఎంలు, ఇతర సామాగ్రిని అందజేస్తున్నారు. సామాగ్రిని తీసుకుని ఇవాళ సాయంత్రం లోగా సిబ్బంది తమతమ పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు.

నేడు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. కాగా, పోలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 19,375 ప్రాంతాల్లో మొత్తం 35,356 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశారు. అందులో 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన కోసం 22 వేల మంది మైక్రో అబ్జర్వర్‌లను, స్క్వాడ్‌లను నియమించారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్రంలోని అన్ని డీఆర్సీ కేంద్రాలను సందర్శించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలించారు. మరోవైపు కలెక్టర్ అనుదీప్ హైదరాబాద్ పరిధిలోని డీఆర్సీ కేంద్రాలను సందర్శించారు. కాగా, రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. మొత్తం 2,290 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రధాన పార్టీలుగా ఉన్నాయి.

కాగా, ఎన్నికల భద్రతా విధుల కోసం రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్ర బలగాలను కూడా అధికారులు రంగంలోకి దించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల దగ్గర భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటికే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయ్యింది. రేపు తెలంగాణలో కూడా పోలింగ్ ముగియనుంది. అన్ని రాష్ట్రాల్లో ఒకేసారి డిసెంబర్ 3న ఓట్లను లెక్కించి ఫలితాలను వెలువరించనున్నారు.

## చైనాలో నుమోనియా కేసుల అలజడి


### –రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాల్లో అలర్ట్

న్యూఢిల్లీ నవంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చైనాలో నుమోనియా కేసులు అలజడి సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. దాదాపు ఆరు రాష్ట్రాల్లో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అలర్ట్‌లో పెట్టారు. చైనాలోని పిల్లల్లో శ్వాసకోస వ్యాధులు వ్యాపిస్తున్నాయి. రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రస్తుతం హాస్పిటళ్లను సిద్ధం చేశారు. హెల్త్ కేర్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఆరోగ్యశాఖ రెడీగా ఉంది. కర్నాటక ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రజలకు వార్నింగ్ ఇచ్చింది. సీజనల్ ఫ్లూ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. సీజనల్ ఫ్లూ లక్షణాలు, రిస్క్ గురించి ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం పరిస్థితి ఆందోళనకరంగా లేకున్నా.. మెడికల్ సిబ్బంది మాత్రం అప్రమత్తంగా ఉండాలని రాజస్థాన్ ఆరోగ్యశాఖ అడ్వైజరీ జారీ చేసింది. కోవిడ్ వేళ ఏర్పాటు చేసిన మౌలికసదుపాయాల్ని ఇప్పుడు మళ్లీ బలోపేతం చేయనున్నట్లు గుజరాత్ మంత్రి రుషికేశ్ పటేల్ తెలిపారు. శ్వాసకోశ కేసులపై నిఘా పెట్టాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం పేర్కొన్నది. ఉత్తరాఖండ్‌లోని చమోలీ, ఉత్తరకాశీ, పిత్తోర్‌ఘర్ జిల్లాలు చైనాతో బోర్డర్‌లో ఉన్నాయి. పబ్లిక్, ప్రైవేటు ఆస్పత్రుల్లో నమోదు అవుతున్న రెస్పిరేటరీ కేసులు డేటా ఇవ్వాలని హర్యానా సర్కార్ ఆదేశాలు ఇచ్చింది.

## అందరూ ఓటు హక్కును వినియోగించుకోండి - గవర్నర్ తమిళిసై

హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె తెలుగులోనే ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఓటర్లందరికీ నమస్కారం.. తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో అందరు ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నాను. ఓటు వేయడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత కలిగిన హక్కు' అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మరీమరీ కోరుతున్నాను' అని గవర్నర్ పేర్కొన్నారు.

## రాజేంద్రనగర్ సమీపంలోని గగన్‌పహాడ్‌లో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్ నవంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజేంద్రనగర్ సమీపంలోని గగన్‌పహాడ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. థర్మకోల్ తయారీ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు సంఘటన స్థలానికి వెంటనే 6 ఫైరింజన్లను పంపించారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. దట్టమైన పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మంటలు ఎగిసిపడుతుండడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కోటి నుంచి రెండు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు కంపెనీ యజమాని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

### –నగర సీపీ సందీప్ శాండిల్య

హైదరాబాద్, నవంబర్ 29:పోలింగ్ స్టేషన్లకు చుట్టూ 200 మీటర్ల దూరం వరకు గుంపులు గుంపులుగా ఉండవద్దని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య తెలిపారు. 30వ తేదీ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఆంక్షలు నగరంలో అమలులో ఉంటాయన్నారు. అలాగే, కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడం నిషేధమని, పోలింగ్ స్టేషన్‌కు కిలో మీటర్ దూరం వరకు ఎవరు కూడా ఎక్కువ సంఖ్యలో గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు.

తాత్కాలికంగా ఎలాంటి ఏర్పాట్లు కూడా పబ్లిక్ ప్లేసెస్‌లో చేయవద్దని, మైక్‌లు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు, నిషేధిత ఫొటోలు, సింబల్స్, ప్ల కార్డులు, కులమత ద్వేషాలను రెచ్చగొడుతూ రెండు వర్గాల మధ్య గొడవలు సృష్టి విధంగా ప్రసంగాలు చేయడంపై నిషేధాజ్ఞాలు ఒచినట్లు తెలిపారు. అయితే, విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిల్టరీ, ఎలక్షన్ అధికారులు, సిబ్బందికి ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉన్నదని సీపీ పేర్కొన్నారు.


## తెలంగాణ భవన్‌లో రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్ : దీక్షా దివస్ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో రక్త దాన శిబిరాన్నిబుధవారం ప్రారంభించారు. అనంతరం స్వయంగా రక్త దానం చేశారు. కాగా, అంతకు ముందు బీఆర్ఎస్ భవన్‌కు చేరుకున్న కేటీఆర్‌కు తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ చేపట్టవద్దని ఎన్నికల స్క్వాడ్ అభ్యంతరం తెలిపింది. ప్రచారం గుడువు ముగిసినందున పార్టీ కార్యాలయాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని సూచించింది. అయితే దీక్షా దివస్ ఎన్నికల కార్యక్రమం కాదని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలుపడంతో అందుకు ఎన్నికల అధికారులు అంగీకరించారు. దీంతో పెద్ద ఎత్తున కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ శ్రేణులు రక్తదానం చేశారు.

### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

సంగరమును దలపించు-తె
లంగాణా రాజకీయ రణతంత్రములో
సింగమ్ములు పోటీపడు
రంగములో విజయము ప్రజలకు కలుగు ధృతిన్ ?



( 30-11-23 తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలు )

-రాధశ్రీ
సెల్:9494481210

## లండన్‌లో ఘనంగా దీక్షా దివస్




హైదరాబాద్, నవంబర్ 29: లండన్‌లో దీక్షా దివస్‌ను బీఆర్ఎస్-యూకే శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన శాంతియుత పోరాటం ప్రపంచానికే ఆదర్శమని ఎన్నారైలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ వచ్చుడో- కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తలపెట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక కీలక ఘట్టమని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే క్రమంలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి సకల జనులను ఏకం చేసి.. శాంతియుత పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమని ఈ సందర్భంగా ఎన్నారైలు కొనియాడారు. నాడు భారత స్వాతంత్ర ఉద్యమానికి గాంధీజీ ఎంచుకున్న అహింసా పద్ధతినే.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పాటించారని అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎలాంటి హింసకు తావులేకుండా, శాంతియుతంగా ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికే గొప్ప సందేశాన్ని, మార్గాన్ని చూపిన గొప్ప స్ఫూర్తిదాత మన కేసీఆర్ అని ప్రశంసించారు. ఉద్యమ నాయకుడే నేడు సేవకుడిగా.. మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావడం అదృష్టమన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ సభ్యులు రవి ప్రదీప్ పులుసు, రవి రేటినేని, సురేశ్ గోపతి, హరి గౌడ్ నవాపేట్, సతీష్ రెడ్డి బండ, మల్లారెడ్డి బీరం, వెంకట్ రెడ్డి దొంతుల, ప్రశాంత్ కటికనేని, శ్రీకాంత్ జెల్లా, నవీన్ భువనగిరి, అబ్దుల్ జాఫర్, గణేశ్ కుప్పల, ప్రశాంత్ మామిడాల, రామకృష్ణ , ముఖ్య సభ్యులు శుషుమ్న రెడ్డి, క్రాంతి రేటినేని,సుప్రజ పులుసు, స్నేహ నవాబుపేట్, మట్టా రెడ్డి, నవీన్, అంజన్ రావు, శశి, నరేష్ జక్కుల హాజరయ్యారు.

## కేసీఆర్ హయాంలో ఊహించని అభివృద్ధి: మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 29:రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటేసి ఃఖీూ పార్టీని మరోసారి గెలిపించాలని హైదరాబాద్ నగర ఓటర్లకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాతనే హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎవరూ ఊహించని స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.

రోడ్ల విస్తరణ, అభివృద్ధి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం నూతన రోడ్ల నిర్మాణం, అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. అదేవిధంగా గత ప్రభుత్వాల హయాంలో నిరాధరణకు గురైన పార్కులను కూడా ఎంతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తాగునీటి సమస్యను కూడా పరిష్కరించారని చెప్పారు. ఊరూరా వైకుంఠదామాలను నిర్మించారన్నారు. ఇవే కాకుండా శాంతిభద్రతల నిర్వహణ బేస్షుగ్గా ఉందని తెలిపారు. 24 గంటల విద్యుత్, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారాన్ని అందిస్తుండటంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చి ఎం రంగ పరిశ్రమల ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో హైదరాబాద్ నగరం అద్భుతమైన నగరంగా రూపుదిద్దుకున్నదని తలసాని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరం గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. పెన్షన్ లు, కళ్యాణలక్ష్మి, ఐఅఖ కిట్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలులో సైతం తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇక ముందు కూడా కొనసాగడానికి ఈ నెల 30వ తేదీన



జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి ఃఖీూ పార్టీకి మద్దతు తెలపాలని నగర ప్రజలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలకు బంగారు బాటలువేసే అవకాశం కల్పించిన వారవుతారని ఆయన పేర్కొన్నారు.

## జపాన్ సముద్రంలో కుప్పకూలిన అమెరికా సైనిక విమానం:ఇద్దరు మృతి

టోక్యో నవంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అమెరికా దేశానికి చెందిన ఓ సైనిక విమానం జపాన్ సముద్రంలో కుప్పకూలింది. యకుషిమా దీవి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ఆరుగురు సైనిక సిబ్బంది ఉన్నారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సముద్రంలో స్పృహతప్పి కనిపించిన ఒక వ్యక్తిని జపాన్ కోస్ట్‌గార్డు సిబ్బంది హుటాహుటిన యకుషిమాలోని ఆస్పత్రికి తరలించారు.

అక్కడ చికిత్స పొందుతూ అతను మృతిచెందాడు. ఎయిర్‌క్రాఫ్ట్‌లోని మిగతా ఐదుగురికి సంబంధించిన సమాచారం తెలియ'హాల్సి ఉంది.కాగా, ప్రమాదం సంగతిని జపాన్ కోస్ట్ గార్డ్ ధ్రువీకరించింది.

జపాన్ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.47 గంటల సమయం లో సముద్రంలో ఓ విమానం కుప్పకూ లినట్లు యకుషిమాకు చెందిన మత్స్యకారులు గుర్తించారు. వెంటనే వారు స్థానిక కోస్ట్‌గార్డ్‌కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన కోస్ట్ గార్డ్ రెస్క్యూ టీమ్స్ ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి. కాగా, విమానం ఎడమ ఇంజిన్ మండిపోతూ సముద్రంలో పడిపోయిందని స్థానికులు మీడియాకు వెల్లడించారు.

ఈ ప్రవ ాదంపై అమెరికా సాయుధ బలగాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.ప్ర మాదానికి గురైన ఓస్ప్రే ఎయిర్‌క్రాఫ్ట్ అమెరికా సైన్యానికి చెందిన ప్రత్యేకమైన విమానం. ఇది హెలికాప్టర్‌గా, విమానంగా పనిచేస్తుంది. ఈ ఏడాది ఆగస్టులో కూడా అమెరికా మెరైన్ విభాగానికి చెందిన రెండు ఓస్ప్రే విమానాలు డార్విన్ నుంచి 80 కిలోమీటర్ల దూరంలోని తివి ద్వీపానికి బయల్దేరాయి. వీటిల్లో ఒకటి కూలిపోయింది. ఇప్పటికే ఈ రకం విమానాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయి. 2022లో కూడా ఈ రకం విమానం కూలి ఐదుగురు సైనిక సిబ్బంది చనిపోయారు. అదే ఏడాది నాటో శిక్షణ సమయంలో నార్వేలో మరొకటి కూలిపోయి నలుగురు చనిపోయారు. 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు దాదాపు 12 విమానాలు కూలిపోయాయి.

## ఓటు వేసేందుకు సొంతూళ్లకు జనాలు.. హైదరాబాద్‌లో రద్దీగా బస్‌స్టాండ్‌లు

హైదరాబాద్, నవంబర్ 29:రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం దాదాపు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో ఉండే జనాలు సొంతూళ్లకు పయనమయ్యారు. ఓటు వేసేందుకు చాలా మంది కుటుంబసమేతంగా సొంతూళ్లకు బయలుదేరడంతో నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి.

కోఠిలోని మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఓఃబా), సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్, ఉప్పల్ రింగురోడ్డు, ఆరాంఘర్, ఎల్బీనగర్ జంక్షన్ ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నది. ప్రయాణికుల రద్దీని బట్టి అదనంగా బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతుండగా, బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

సాధారణ సమయాల్లో ఎంజీబీఎస్ నుంచి ప్రతి రోజు 3,500 బస్సులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటాయి. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 4,500 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు వెళ్లే వారి రద్దీ ఎక్కువగా ఉందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

రేపు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 3న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అదేరోజు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెల్లడి కానున్నాయి.

## బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం.. రాబోయే నాలుగురోజుల్లో ఏపీలో భారీ వర్షాలు

అమరావతి, నవంబర్ 29: ఆగ్నేయ బంగాళాఖాతం లో ఏర్పడ్డ అల్పపీడనం మరింత బలపడడంతో ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావం అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. బలపడిన అల్పపీడనం గురువారం నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని, డిసెంబర్ 2 కల్లా తుఫాన్‌గా మారి నాలుగురోజుల పాటు వర్షాలు పడుతాయని వెల్లడించారు.

తుఫాన్ ప్రభావం వల్ల కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొన్నారు. మొదటి రెండు రోజులు దక్షిణ కోస్తా లోని నెల్లూరు , రాయలసీమలోని తిరుపతి, చిత్తూరు జిల్లాలో ఓ మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు, నెల్లూరు, చిత్తూరు , తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అన్నారు.

ప్రకాశం, వైఎస్సార్ జిల్లా, అన్నమయ్య జిల్లాల్లోనూ వర్షాల ప్రభావం ఉంటుందని తెలిపారు. రానున్న తుఫాను వల్ల రైతులు, -ారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో తేదీ నుంచి సముద్రంలో వేటకు వెళ్లరాదని తెలిపారు.

## ప్రైవేటు కంపెనీలు, సంస్థలపై ఎన్నికల సంఘం సీరియస్.. చర్యలకు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 29:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు గురువారం (నవంబర్ 30)న జరుగనున్నాయి. ఓట్ల పండుగకు ఎన్నికల కమిషన్ సర్వత్రా ఏర్పాట్లు చేసింది. ఓటర్లు అందరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 30న సెలవు ప్రకటించాలని విద్యా, వ్యాపార సంస్థలతో పాటు పలు కంపెనీలను సైతం ఆదేశించింది.

అయితే, చాలా కంపెనీలు ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోవడం లేదని.. సెలవులు ఇవ్వడం లేదని పలువురు ఉద్యోగులు వాపోపోతున్నారు. ఈ క్రమంలో 1950 కాల్ సెంటర్‌కు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

తమకు సెలవులు కంపెనీలు సెలవులు ఇవ్వడం లేదని.. సెలవు ఇవ్వకపోతే ఓటు ఎలా వేయాలని ప్రైవేటు ఉద్యోగులు ప్రశ్నించారు.

అయితే, ఈ క్రమంలో సీఈవో స్పందించారు. ప్రైవేటు సంస్థలు రేపు సెలవు ఇవ్వకపోతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల కోసం పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు. రేపు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. ఎన్నికల కోసం 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేసింది. పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు, స్క్వాడ్స్‌ను నియమించింది.

## తెలంగాణ ఎన్నికలపై జోరుగా బెట్టింగ్ దందా

### -ఇప్పటికే రూ. 2,500 కోట్లకుపైగా దాందా సాగినట్లు సమాచారం

హైదరాబాద్ నవంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ దందా జోరుగా సాగుతోంది. ఇప్పటికే రూ. 2,500 కోట్లకుపైగా దాందా సాగినట్లు సమాచారం. గురువారం సాయంత్రం విడుదలయ్యే ఎగ్జిట్ పోల్స్ తర్వాత ఫలితాలు వెలువడే డిసెంబర్ 3వ తేదీ వరకు బెట్టింగ్ దందా రూ. 10వేల కోట్లు దాటితినా ఆశ్చర్యం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నెల క్రితమే ఏపీలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ ఎన్నికలపై బెట్టింగులు సాగుతున్నాయని రూ. వెయ్యికోట్ల దందా జరిగినట్లు అప్పట్లో వార్తలు వినిపించాయి. హైదరాబాద్ లేదా తెలంగాణలో బెట్టింగ్ నిర్వహిస్తే పట్టుబడే అవకాశం ఉందని గుర్తించిన బుకీలు.. ఇతర ప్రాంతాల నుంచి దందా సాగిస్తున్నట్లు సమాచారం.ఏపీ, ముంబై, ఢిల్లీ, కోల్‌కతతోపాటు దేశంలోని పలు ఇతర నగరాల నుంచి ఇది జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరు బుకీలు లండన్, అమెరికాల నుంచి యాప్‌ల ద్వారా బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. ముఖ్యంగా ఒక పార్టీ గెలుపుపై రెట్టింపు పందేలు జరుగుతున్నాయి. అంటే ఆ పార్టీపై రూ. లక్ష కాస్తే.. అవతలవాళ్లు రూ. 2 లక్షలు ఇవ్వాలన్నమాట. డిసెంబర్ 3న కౌంటింగ్ జరిగింతవరకు బెట్టింగులు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.కాగా తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్దం చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల విధుల్లో రాష్ట్ర పోలీసులు లక్షమంది సిబ్బందితోపాటు కేంద్ర బలగాలను కూడా రంగంలోకి దించారు. సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ ఎన్నికల విధుల్లో 375 కంపెనీల కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,655 ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# టెక్నాలజీ దుర్వినియోగానికి పరాకాష్ట 'డీప్ ఫేక్' వీడియోలు

సైన్స్ అండ్ టెక్నాలజీ కత్తికి రెండు వైపులా పదును ఉంది. 1867లో విశ్వశాంతి, మానవ శ్రేయస్సులే లక్ష్యంగా ఆల్ఫ్రెడ్ నోబెల్ కనుగొన్న 'డైనమైట్' మానవాళికి మంచి చేస్తుందని భావించారు. కాని అది చూపిన విధ్వంసకర దుర్వినియోగాన్ని చూసి ఆయనే చలించి పోయి పశ్చాత్తాపానికి గురి అయిన విషయం మనకు గుర్తుంది. నేడు ప్రపంచ మానవాళి సంబరంగా వాడుకుంటున్న అత్యాధునిక డిజిటల్ టెక్నాలజీకి మరో వైపు దాగి రెచ్చిపోతున్న వికృత విశృంఖల రూపం మానవ సమాజాన్ని భయకంపితులను చేస్తున్నది. మానవ శ్రేయస్సును కోరుతూ కృత్రిమ మేధ విభాగంలో శాస్త్రసాంకేతిక నిపుణులు ప్రవేశ పెడుతున్న ఆధునిక టెక్నాలజీని క్షణాల్లో దుర్వినియోగం చేయడానికి వక్రబుద్ధుల సైబర్ నేరగాళ్లు అసహ్యకర అతి తెలివిని ప్రదర్శిస్తూ సమాజ అశాంతికి ఆజ్యం పోస్తున్నారు. మంచి కోసం రూపొందించిన టెక్నాలజీని చెడు పనులకు ఉపయోగించడం రోజు రోజుకు పెరిగి పోతున్నది. నేడు పలు మానవహిత ప్రయోజనాలు కోరుతూ రూపొందించిన 'డీప్ ఫేక్ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ 'విశ్వ డిజిటల్ సంక్షోభానికి' దారి తీస్తున్నట్లు తేటతెల్లం అవుతున్నది.

## నరేంద్ర మోదీని సహితం వదలని 'డీప్ ఫేక్' టెక్నాలజీ:

సినీ తారలు, ప్రముఖ రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, సాధారణ పౌరులను ప్రతి ఒక్కరిని భయపెడుతున్న నేటి సాంకేతిక పదం 'డీప్ ఫేక్' టెక్నాలజీ మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సహితం వదల లేదు. నరేంద్ర మోదీ 'గార్బా నాట్యం' చేస్తున్నట్లు ఒక అవాస్తవ 'డీప్ ఫేక్' వీడియోను ప్రత్యక్షంగా చూసిన నెటిజెన్లు అది నిజమే అనేంతలా నమ్మి వాపోతున్నారు. అలాగే లిఫ్ట్ ఎక్కుతున్న 'జారీ పటేల్' అనే మహిళ ఒరిజినల్ వీడియోను 'డీప్ ఫేక్' టెక్నాలజీని ఉపయోగించి సినీ నటి 'రష్మిక మందన్న' ముఖం చేర్చి అవాస్తవ వీడియోగా మన స్మార్ట్ ఫోన్లలో చక్కర్లు కొట్టేసా చేశారు వక్రబుద్ధుల సైబర్ నేరగాళ్లు. ఇలాంటి నకిలీ అశ్లీల పోర్న్ వీడియోల ఉచ్చులో కత్రినా, కాజల్ లాంటి అనేక తారలు సహితం 'డీప్ ఫేక్' టెక్నాలజీ బారిన పడడం జరిగి పోయింది. 'డీప్ ఫేక్' టెక్నాలజీ సృష్టించిన అవాస్తవ, అభ్యంతరకర, అసహ్య, అశ్లీల వీడియోలు/ఆడియోలు/పోటోలు నెట్టింట్లో వైరల్ కావడం, ఆయా వ్యక్తుల పరువు ప్రతిష్టలు దావాగ్నిలా దహించి వేయడం జరుగుతున్నది. 'నిజం కాదని తెలిసేలోగా అవాస్తవ, అబద్దపు వీడియో/ఆడియో ఇంటర్నెట్‌లో ప్రపంచాన్ని చుట్టేస్తున్నాయి'. మన కళ్లను సహితం సునాయాసంగా మోసం చేస్తున్న ఆధునిక అక్రమ టెక్నాలజీగా నేడు 'డీప్ ఫేక్' వార్తల్లోకి ఎక్కింది. రానున్న రోజుల్లో 'డీప్ ఫేక్' టెక్నాలజీ సమాజానికి అత్యంత ప్రమాదకర ముప్పుగా మారవచ్చని దేశ ప్రధాని వాపోవడంతో 'డీప్ ఫేక్' టెక్నాలజీ గురించి ప్రజలు ఆందోళన కలిగించే అంశంగా చర్చించుకుంటున్నారు.

## మన కళ్లను సహితం మోసం చేస్తున్న టెక్నాలజీ వికృత రూపం:

'చెప్పింది నమ్మకండి' అంటూనే 'కళ్లతో చూసిందే నమ్మండి' అన్న పాత మాట. నేడు మన కళ్లను సహితం మోసం చేస్తున్న వికృత వీడియోలు నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి.. మన కళ్లను సహితం మోసం చేయగల అశ్లీల, అవాస్తవ, అవమానకర, అభ్యంతరకర డీప్ ఫేక్ వీడియోలు ఆయా అమాయక వ్యక్తుల మానసిక క్షోభకు కారణం అవుతున్నది. జరుగుతున్నాయి చూస్తూ మానసిక క్షోభకు గురికావడం తప్ప ఏం చేయాలో, ఎవరికి చెప్పాలో తెలియడం లేదు. ఇలాంటి 'డీప్ ఫేక్' వీడియోలను ఫోరెన్సిక్ నిపుణులు మినహా మనలాంటి సాధారణ పౌరులు అవి అవాస్తవమైన వీడియోలని తెలుసుకోలేం. అత్యాధునిక 'డీప్ ఫేక్' టెక్నాలజీతో తయారు చేసిన పోటీలు, వీడియోలు, ఆడియోలు తీవ్ర అలజడిని సృష్టిస్తూ, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమ మేధ) యుగంలో 'డీప్ ఫేక్' వీడియో సమాచారం వాయు వేగంతో ప్రపంచాన్ని చుట్టేస్తూన్నాయని, ఇది ఒక ప్రధాన సంక్షోభానికి దారి తీస్తున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవాస్తవ ఫోటో, వీడియో సమాచారాన్ని ప్రజలు నమ్మే విధంగా 'డీప్ ఫేక్' టెక్నాలజీ తన వెకిలి, దుర్మార్గపు, విధ్వంసకర సామర్థ్యాలను చూపుతున్నది. వ్యక్తుల పరువు, ప్రతిష్టలను మంటగలుపుతున్న 'డీప్ ఫేక్' టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన అసహ్యకర వీడియో చేష్టలు వాల్డ్ ఫైర్ వలె శర వేగంగా వ్యాప్తి చెందడం ఆందోళనకు కారణం అవుతున్నది.

## 'మార్ఫింగ్' మరో ఆధునిక రూపం 'డీప్ ఫేక్' టెక్నాలజీ:

'మార్ఫింగ్' అనే మాటను మనం తరుచుగా వింటున్నాం. ఫోటోలో ఉన్న వ్యక్తి ముఖాన్ని మార్చి మరోకరు ఫోటోను అమర్చడాన్ని 'మార్ఫింగ్' అంటాం. 'ఫోటోషాప్' అనే ఆత్యాధునిక ఫోటో ఎడిటింగ్ టెక్నాలజీ అందుబాటులోకి రాగానే అతి తెలివి ప్రదర్శించే తిక్క సాంకేతిక నిపుణులు 'మార్ఫింగ్' ప్రక్రియను ప్రపంచానికి పరిచయం చేశారు. మార్ఫింగ్ మాద్యమంగా సినీ తారలు, రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీల అశ్లీల ఫోటోలను తయారు చేసి నెట్టింట్లోకి వదలడం జరుగుతోంది. మార్ఫింగ్ ప్రక్రియకు ఫోటోలను మాత్రమే ఎడిట్ చేసి ముఖాలను మార్చగలిగే సామర్థ్యం ఉన్నది. మార్ఫింగ్ ప్రక్రియకు అత్యాధునిక రూపంగా 'డీప్ ఫేక్' టెక్నాలజీ ప్రవేశించింది. 'డీప్ ఫేక్' టెక్నాలజీని ఉపయోగించి మరో అశ్లీల అడుగు ముందుకేసి వీడియోలోని వ్యక్తుల ముఖాలను, రూపాలను సహితం క్షణాల్లో మార్చగలుగుతున్నారు సైబర్ నేరగాళ్లు.

## 'డీప్ ఫేక్' టెక్నాలజీ వికృత రూపాలు:

అబద్దాన్ని నిజం చేస్తూ మన కళ్లను మోసం చేసే టెక్నాలజీగా 'డీప్ ఫేక్' అవతారమెత్తింది. 'డీప్ ఫేక్' టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ బాలల పోర్న్ వీడియోలు, సెలబ్రిటీల అశ్లీల పోర్న్ వీడియోలు, ప్రతీకారపూర్వక అవాస్తవ వీడియోలు, అబద్ధపు వార్తలు, ఆర్థిక నేరాలు, బ్లాక్‌మెయిల్ వీడియోలు, బెదిరింపు వీడియోలు, బూటకపు వీడియోలు లాంటివి చేస్తున్నారు. ఈ నకిలీ వీడియోల్లోని వ్యక్తుల హావభావాలను సహితం సహజంగా కనిపించేలా సైబర్ నేరగాళ్లు తమ దుర్మార్గులు బుద్దులను చూపగలుగుతున్నారు. సినీ తారలు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న 'డీప్ ఫేక్' వికృత వీడియోలు సామాన్యుల వరకు చొచ్చుకొని వచ్చి వారి సంసారిక జీవితాలను, పెళ్లి కాని అమ్మాయిల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే ప్రమాదం దగ్గరలోనే ఉందని హెచ్చరిస్తున్నారు. భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టగల సామర్థ్యం ఈ టెక్నాలజీకి ఉండడం రేపటి కుటుంబ పునాదులకు చిచ్చు పెట్టడానికి కారణం కావచ్చు. సినిమాల్లో ప్రమాదకర ఫైట్లు, సాహసోపేతమైన సీన్లలో డూప్‌లను పెట్టి 'డీప్ ఫేక్' టెక్నాలజీ ద్వారా డూప్‌ల స్థానంలో హీరోల ముఖాలను పెట్టడం లాంటి ప్రయోజనాలున్న టెక్నాలజీ నేడు దారి తప్పి పలువురి పరువు ప్రతిష్టలను మంటగలిపే దుస్థితికి చేరడం సోచనీయం, ఆక్షేపణీయం. 'డీప్ ఫేక్' టెక్నాలజీని దుర్వినియోగం చేయడంతో పాటు దుష్పరిణామాలకు ఆజ్యం పోస్తున్న ఈ విషవలయాన్ని సత్వరమే ఛేదించగలగాలని సమాజం కోరుతున్నది.

## 'డీప్ ఫేక్' విడియోలను గుర్తించడం ఎలా:

'డీప్ ఫేక్' సాంకేతిక పరిజ్ఞానం అభ్యంతరకర, అశ్లీల, అవాస్తవ వికృత వీడియోల పట్ల అవగాహన కలిగి ఉంటూ అవి నిజమైనవా కాదని గుర్తించగలగడం, విజ్ఞతను ప్రదర్శిస్తూ ఫేక్ వీడియోలను నమ్మక పోవడం మాత్రమే మనం ఇప్పుడు చేయగలం. కళ్లు/కను రెప్పల కదలికల తేడాలు, బ్యాక్‌గ్రౌండ్ కలర్ బ్రైట్‌నేస్‌లో తేడాలు, ఆడియో లిప్ సింక్ కాకపోవడం, అసాధారణ శరీర సౌష్టవాలు, కృత్రిమ ముఖ కదలికలు, అసాధారణ ముఖ కదలికలు, అశ్లీల బాడీ పోక్చర్లు, ఇతరులకు పంపే ముద్దు విశ్లేషణలు చేసుకోవడం, ఫేక్ వీడియోల పట్ల అవగాహన కలిగి ఉండడం, ఫేక్ వీడియోలను గుర్తించే ఏఐ యాప్‌లను అశ్రయించడం లాంటి అంశాలను గమనిస్తూ/గుర్తిస్తూ అది ఫేక్ వీడియో అని తెలుసుకోవడంతో పాటు కట్టడి చేయడానికి మన స్థాయిలో మనమే ప్రయత్నించాలి.

## టెక్నాలజీ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయలేమా:

నేడు స్మార్ట్ ఫోన్లో లేదా ఇంటర్నెట్ ప్రపంచంలో అశ్లీల వీడియోలు, ఫోటోలు, ఆడియోలు బాహాటంగా చక్కర్లు కొడుతున్నాయి. పౌర నెటిజెన్లు చూస్తూ విస్తుపోతున్నారు. చిన్నారుల జీవితాలు చితికి పోతున్నాయి. యువత చెడు దారులు పడుతున్నారు. సమాజంలో అశాంతి రాజ్యమేలుతోంది. మానభంగాలు పెరుగుతున్నాయి. మర్యాదలు, పరువు, ప్రతిష్టలు బజారున పడుతున్నాయి. మనం గొప్పగా చెప్పుకుంటున్న నేటి డిజిటల్ టెక్నాలజీ మానవ మానమర్యాదలను మంటగలుపుతున్నాది. అరచేతిలో అశ్లీల ఉపకరణాన్ని మోస్తున్నామనే భావన మనసును కలిగి వేస్తున్నది. ఇలాంటి అశ్లీల ఫేక్ వీడియోలు సామాన్లులు గుర్తించలేనంత సహజంగా ఉంటున్నాయి. ఇలాంటి అవాస్తవ వీడియోలను కట్టడి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలి. మార్ఫింగ్, 'డీప్ ఫేక్' వీడియోలు/ఫోటోలపై ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాద్యమాలకు సరైన మార్గదర్శకాలు జారీ చేయడం, పిర్యాదు అందిన 36 గంటల్లో వాటిని తొలగించడం విధిగా జరగాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ముదావహం. ఇలాంటి దుశ్చర్యలకు కారణమైన సైబర్ కేటుగాళ్లకు ఒక లక్ష వరకు జరిమానా, 3 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా నిర్ణయం తీసుకుంటున్నారు. సైబర్ నేరగాళు రెచ్చిపోతున్న వేళ ప్రభుత్వ విభాగాలు, పౌర సమాజం చేయి చేయి కలిపి అశ్లీల విడియోలను రూపొందిస్తున్న దుర్మార్గుల చేతులు నరకాల్సిందే, సమాజ శాంతి సౌభాగ్యాలను కాపాడవలసిందే.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

# గోల్డెన్ పీకాక్ అవార్డుకు కాంతారా చిత్రం నామినేటవడం గర్వకారణం - రిషబ్ శెట్టి

న్యూఢిల్లీ, నవంబర్ 29:గోవాలో జరుగుతున్న 54వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) సందర్భంగా ప్రముఖ సినీ-నిర్మాత మరియు నటుడు రిషబ్ శెట్టి ఈరోజు మీడియాతో ముచ్చటించే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ పీకాక్ అవార్డు కోసం పోటీపడుతున్న 15 అసాధారణ చిత్రాల జాబితాలో చోటు సంపాదించిన మూడు భారతీయ చిత్రాలలో సినీ-నిర్మాత మరియు నటుడు రిషబ్ శెట్టి రూపొందించిన కాంతారా చిత్రం ఒకటిగా నిలిచింది.

శక్తివంతమైన, చైతన్యవంతమైన కన్నడ చలనచిత్ర పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తూ స్వీయ దర్శకత్వంలో, నటుడు మరియు రచయిత రిషబ్ శెట్టి రూపొందించిన కాంతారా చిత్రం ఐఎఫ్ఎఫ్ఐ 54లో చోటు దక్కించుకుంది. కాంతారా 150 నిమిషాల నిడివి గల కన్నడ కళాఖండం, ఇది గత సంవత్సరం విడుదలైనప్పటి నుండి ప్రేక్షకులను మరియు విమర్శకుల ప్రశంసలందుకుంటూ ఒక తుఫానుగా నిలిచింది. సంస్కృతి మరియు జానపద కథలకు అక్షరబద్ధమైన నివాళిగా కాంతారా చిత్రాన్ని ఒక మేజిక్‌గా అల్లారు. ఇది మనిషి మరియు ప్రకృతి మధ్య సంక్లిష్టమైన మరియు డైనమిక్ సంఘర్షణను నృత్యం మరియు భావోద్వేగాల మాంత్రిక మాధ్యమం ద్వారా చిత్రీకరిస్తుంది. "భారత సంస్కృతిలో మూలలను కలిగి ఉండి పాతుకుపోయిన కథ కాబట్టి ప్రేక్షకులు కాంతారావు కనెక్ట్ అయ్యారు" అని శెట్టి అన్నారు. "ప్రేక్షకులు సినిమాను ఈ రోజు ఉన్న స్థితికి తీసుకువెళ్లారు. నిజంగా దానిని వారి స్వంతం చేసుకున్నారు," అని ఆయన అన్నారు. దాని ప్రధానాంశానికి ప్రామాణికమైనది, కాంతారా సాంప్రదాయ కోలా నృత్యానికి మరియు దానిని ప్రదర్శించే సమాజానికి కొత్త వ్యక్తీకరణను అందించిందన్నారు. రిషబ్ మాట్లాడుతూ.. తన సినిమా విడుదలైన చాలా కాలం తర్వాత సమాజంతో నిరంతరం టచ్‌లో ఉన్నానని చెప్పాడు. "నేను ఈ సంప్రదాయానికి చెందినవాడిని, నేను ఈ ఆచారాన్ని నమ్ముతాను మరియు నేను ఈ దేవుడిని ఆరాధిస్తాను. మేము ఎవరి భావోద్వేగాలను దెబ్బతీయకుండా జాగ్రత్తలు తీసుకున్నాము. సంస్కృతికి లేదా సమాజానికి ఎటువంటి నష్టం జరగకుండా చూసుకున్నాము, "అని ఆయన వివరించారు. కాంతారా విజయాన్ని విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. శెట్టి మాట్లాడారు.. ప్రతి ఒక్కరు తమను తాము నమ్ముకొని వారు చేసే పనిని విశ్వసించాలని, అప్పుడే వారు నిజంగా మంచి పని చేయగలరని అన్నారు. ఎవరైనా పని కోసమే పని చేయాలి తప్ప విజయాన్ని వెంబడించకూడదని అన్నారు. కన్నడ సినిమా గురించి మాట్లాడుతూ, రిషబ్ శెట్టి ఓటీటీ ఛాలెంజ్ గురించి మాట్లాడారు.. ఇక్కడ ప్లాట్‌ఫారమ్‌లు కన్నడ ప్రేక్షకుల గురించి ఇప్పటికీ భయపడుతున్నాయి మరియు కన్నడ చిత్రాలకు ఇంకా దారులు తెరవలేదు, దీని వలన పరిశ్రమలో క్లిష్టమైన నష్టాలు ఉన్నాయన్నారు. ఈ దిశగా ఎక్కువగా కసరత్తు జరగాలని మరియు ఎక్కువ రీచ్ కోసం విజ్ఞప్తి చేశారు. "సినిమా మాకు చాలా ఇచ్చింది, మనం కన్నడ సినిమాకు తిరిగి ఇవ్వాలి" అని శెట్టి నొక్కి చెప్పారు. ఈ రోజు భారతీయ సినిమాలోని కంటెంట్ నిజంగా ప్రపంచ వ్యాప్తమైందని ఆయన దృఢంగా విశ్వసించారు. "ప్రస్తుతం, ఒక విప్లవం జరుగుతోంది- భాషా అవరోధాలను అధిగమించి మంచి కంటెంట్ విస్తృతంగా ఆమోదించబడుతోంద," అని శెట్టి వ్యక్తం చేశారు. ఐఎఫ్ఎఫ్ఐతో తనకున్న అనుబంధం గురించి రిషబ్ శెట్టి మాట్లాడుతూ, ఫిలిం ఫెస్టివల్‌లో ఇది రెండోసారి అన్నారు. ఫిలిం ఫెస్టివల్స్ సినిమాలను చూసి నేర్చుకునే వేదిక అని ఆయన పంచుకున్నారు. ఐఎఫ్ఎఫ్ఐ వంటి పండుగలు దాదాపు అతనికి పెద్ద కుటుంబంలా అనిపిస్తాయి. ఫిల్మ్ ఫెస్టివల్స్‌ను అభినందిస్తూ, చిన్న సినిమాలకు గుర్తింపు తెచ్చేందుకు ఈ వేదికలను తప్పక వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శెట్టి ఇటీవలే కాంతారా చిత్రానికి స్వీక్వెల్‌ని ప్రకటించారు, దాని పోస్టర్ నిన్న విడుదల చేయబడింది. దర్శకత్వం, రచన మరియు నటనలో అతని నిజమైన ప్రేమ ఏమిటి అనే ప్రశ్నకు శెట్టి "డైరెక్షన్ నా మొదటి ప్రేమ" అని పేర్కొన్నాడు. "నేను జీవిత అనుభవాలపై ఆధారపడతాను, నేను వ్యక్తులతో కనెక్ట్ అయ్యాను మరియు దానిని నా చిత్రాలలో తీసుకురావడానికి ప్రయత్నిస్తాను," అన్నారాయన.





# రక్షణ కార్యకలాపాల సాఫల్యం అందరికీ ఒక భావోద్వేగభరితమైన క్షణంగా ఉంది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 29:ఉత్తర్ కాశీ సొరంగం ఘటన లో బాధితులు అయిన వారిని కాపాడేందుకు చేపట్టిన కార్యకలాపాల లో పాలుపంచుకొన్న వ్యక్తులందరు కనబరచిన ఉత్సాహాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నమస్కరించారు.

ఉత్తర్ కాశీ సొరంగ మార్గ సంబంధి రక్షణ కార్యకలాపాల యొక్క సాఫల్యం అందరికి ఒక భావోద్వేగ భరితం అయినటువంటి క్షణం గా ఉండింది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. సొరంగం లో చిక్కుకొన్న వ్యక్తుల ధైర్యాన్ని, సాహసాన్ని మరియు ఓరిమి ని ఆయన అంగీకరిస్తూ, వారి కి చక్కటి ఆరోగ్యం ప్రాప్తించాలి అని ఆకాంక్షించారు. ఈ సాహస కార్యం లో ప్రమేయం కలిగివున్న ప్రతి ఒక్కరు గొప్ప మానవత్వాన్ని మరియు టీంవర్కు ను కనబరచారు అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

ఉత్తర్ కాశీ లో మన శ్రమిక సోదరుల ను కాపాడేందుకు చేపట్టిన కార్యకలాపాల సాఫల్యం ప్రతి ఒక్కరిని భావుకుల ను చేసివేసేది గా ఉంది.

సొరంగం లో చిక్కుకుపోయినటువంటి సహచరుల కు నేను చెప్పదలచింది ఏమిటి అంటే అది 'మీ యొక్క ధైర్యం మరియు మీ యొక్క సాహసం ప్రతి ఒక్కరి కి ప్రేరణ ను ఇచ్చేవి గా ఉన్నాయి' అనేదే. మీ అందరు కులాసా గా ఉండాలి, మరి మీ అందరు ఉత్తమమైన ఆరోగ్యం తో ఉండాలి అని నేను కోరుకొంటున్నాను.

దీర్ఘ కాలం పాటు ఎదురు చూపులు చూసిన తరువాత ఇక మన యొక్క ఈ సహచరులు వారి ప్రియజనుల ను కలుసుకోనుండడం అత్యంత సంతోషదాయకం అయినటువంటి విషయం. వీరి దగ్గరి సంబంధికులందరు కూడాను ఈ సవాలుభరిత కాలం లో ఏ విధం గా సంయమాన్ని మరియు సాహసాన్ని చాటారంటే వాటిని ఎంతగా ప్రశంసించినా అది తక్కువే అవుతుంది.

నేను ఈ రక్షణ కార్యకలాపాల తో జత పడిన వ్యక్తులు అందరి యొక్క ఉద్వేగాని కి నమస్కరిస్తున్నాను. వారి యొక్క వీరత్వం మరియు వారి యొక్క సంకల్ప శక్తి మన శ్రమిక సోదరుల కు ఒక క్రొత్త జీవనాన్ని ఇచ్చాయి. ఈ సాహస కార్యం లో చేయి చేయి కలిపినటువంటి ప్రతి ఒక్క వ్యక్తి మానవత్వం మరియు టీమ్ వర్క్ ల తాలూకు అద్భుతమైన ఉదాహరణ ను మన ముందుంచారు.'' అని పేర్కొన్నారు.

# గడువులోగా ఇల్లు పూర్తి కావాల్సిందే.. మహమ్మద్ దివాన్ మైదీన్

శ్రీకాకుళం, నవంబర్ 29: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ నిర్మిస్తున్న ఇళ్ళు గడువులోగా పూర్తి కావాల్సిందేనని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదీన్ అన్నారు. ఇవాళ శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి గృహనిర్మాణ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తో కలిసి వివిధ మండలాల ప్రగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్య సాధనలో వెనుకంజ వేసే సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో గృహ నిర్మాణ ప్రగతిలో శ్రీకాకుళం జిల్లా మూడవ స్థానం నుంచి నాల్గవ స్థానం వచ్చిందన్నారు. పారదర్శకంగా సేవలు అందించటంలో గృహనిర్మాణ శాఖ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. మెగా హౌసింగు డ్రైవ్ లో గృహాల నిర్మాణం పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సచివాలయం వారీగా ఇంజనీరింగు అసిస్టెంట్లకు లక్ష్యం కేటాయించడమైనదని, లక్ష్యాలు పూర్తి చేయుటకు మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని ఇచ్చిన గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన సామాగ్రిని ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి అవసరమైన వసతులను కల్పించాలని ఆయన అన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయడంలో జాప్యం జరగరాదని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, నిధుల సమస్య లేనందున బిల్లుల తక్షణ చెల్లింపులకు చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ? నిర్దేశించిన లక్ష్యాల మేరకు హౌసింగు సకాలంలో పూర్తిచేయుటకు ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని, లక్ష్యాలను అధికారులు గడువులోపల పూర్తిచేయాలని తెలిపారు. నవరత్నాలలో భాగంగా పేదలందరకీ ఇళ్ళు పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతంగా తీసుకుందన్నారు. లబ్దిదారులకు ఇల్లు నిర్మాణంలో వేగవంతం చేసే విధంగా అధికారులు లబ్దిదారులకు ప్రేరణ కలిపించాలన్నారు. అధికారులు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ఇల్లు నిర్మాణ లబ్దిదారుల లోటు పాటుల వివరాలను తెలుసుకొని అధిగమించాలన్నారు.

సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్ కూడా లబ్దిదారుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణాలపై సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రేరణ కల్పించాలన్నారు. లబ్దిదారులకు నిర్మాణ దశలో ఉన్న పనులకు ఎంత మేర బిల్లుల చెల్లింపులు జరిగినవి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్.గణపతి, పలాస ఆర్డీఓ భరత్ నాయక్, డ్వామా పీడీ చిట్టిరాజు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈవీవీఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగేశ్వరరావు, అర్బన్ సహాయ ఇంజినీర్ గణేష్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# గ్యారెంటీ కార్డుతో రేవంత్ రెడ్డి బిర్లా టెంపుల్‌లో పూజలు- నాంపల్లి దర్గాలో ప్రార్ధనలు

హైదరాబాద్, నవంబర్ 29:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రేపు జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల అగ్ర నేతలు అందరూ తమ గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆయన బాటలోనే కాంగ్రెస్ నేతలూ పట్టారు.. ఈరోజు ఉదయం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, అంజన్ కుమార్ యాదవ్, మల్లు రవి, నరేందర్ రెడ్డి, వీహెచ్ తదితరులు బిర్లా టెంపుల్‌లో వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వర స్వామి ముందు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు పెట్టి ప్రత్యేక అభిషేకం చేయించారు..

అంతకు ముందు గాంధీభవన్ నుంచి రేవంత్ రెడ్డి, ఇంఛార్జి ఠాక్రే, అంజన్ కుమార్ యాదవ్, వీహెచ్ పలువురు నేతలు బిర్లా టెంపుల్‌కు బయలుదేరారు. అయితే గాంధీభవన్ ముందు కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఐదుగురు మాత్రమే వెళ్లాలని సూచించారు. దీంతో రేవంత్, ఠాక్రే, అంజన్ కుమార్, మల్లు రవి మాత్రమే బిర్లా మందిర్ కు వెళ్లారు.. అనంతరం నాంపల్లి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

